శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

బిట్రగుంటలో రైల్వే డిఆర్‌యం తనిఖీలు

బిట్రగుంట, నవంబరు 3 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో గురువారం సాయంత్రం డివిజనల్ రైల్వే మేనేజర్ సువేంద్ర మోహన్ తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 23వ తేదిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ విజయవాడ డివిజన్‌లో తనిఖీలు నిమిత్తం విచ్చేస్తున్న తరుణంలో ఆయన విజయవాడ నుండి గూడూరు వరకు ఈ రోజు తనిఖీలు చేపట్టారు. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో క్రూకంట్రోల్ కార్యాలయం, రన్నింగ్ రూమ్, స్టేషన్ పరిసరాలు, ప్రయాణికులకు సౌకర్యాలు వంటి వాటిపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిశీలించారు. ఆయన వెంట డివిజన్‌లోని రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ ఆదర్శంగా చేపట్టండి

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 3, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 11 సామాజిక, 17 ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను అత్యంత ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల ఆధునీకరణ పనుల నిమిత్తం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పనులను వేగవంతం చేయాలని కోరారు. పూర్తి కాబడిన మరుగుదొడ్లను వీలున్నంత త్వరగా ప్రజలకు అందుబాటులోని తేవాలని సూచించారు. నూతన మరుగుదొడ్ల నిర్మాణంలో అవసరమైన వసతులు, చిన్న పిల్లల కోసం సౌకర్యాలతో పాటు మహిలలకు అవసరమైన శానిటరీ న్యాప్‌కిన్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడియస్‌గా పిడిగా బాధ్యతలు చేపట్టిన సౌజన్య

నెల్లూరు టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త: జిల్లా ఐసిడియస్ ఇన్‌చార్జ్ (ఎఫ్ఎసి) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కె.సౌజన్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా సెప్టెంబరు 31 వరకు పని చేసిన ఉమా మహేశ్వరి స్వచ్ఛంధ ఉద్యోగ విరమణ చేశారు. దీంతో పిడి లేకుండానే సుమారు 34 రోజుల పాటు పాలన సాగింది. జిల్లాలోని సీనియారిటీలో మొదటిగా ఉన్న బుచ్చిరెడ్డిపాళెం చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.సౌజన్యకు ఐసిడియస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తరఉ్వులు జారీ చేశారు. దీంతో ఆమె గురువవారం ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఉన్నతాధికారులు అప్పగించిన అదనపు ఉద్యోగ బాధ్యతలను తన శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రీ ప్రైమరీ పాఠశాలలను సందర్శించి తగిన సలహాలు, సూచనలు అందజేస్తామన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బందితో సమన్వయమై పాలన సజావుగా జరిగేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని సీడీపీవోలు తనకు పూర్తిగా సహకరించి శాఖ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని కోరారు. పిడిగా బాధ్యతలు చేపట్టిన సౌజన్యకు పలువురు సీడీపీవో కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛములు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్‌శాఖ ఎస్ఇగా భాధ్యతలు చేపట్టిన వెంకటసుబ్బయ్య

నెల్లూరు నవంబర్ 3 ప్రభాతవార్త-హరనాథపురం దక్షణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) జిల్లా పర్యవేక్షణాదికారిగా బి.వెంకటసుబ్బయ్య. గురువారం భాద్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఈగా ఉన్న కా ంద్ర విజయకుమార్‌రెడ్డి ఇటీవల సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై తిరుపతి కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయిన నేపథ్యంలో ఆయన స్థానంలో నూతన ఎస్ఇగా వెంకటసుబ్బయ్య నియమితులయ్యారు. కడప జిల్లా చెందిన వెంకట సుబ్బయ్య 1991లో సొంత ఊరు ప్రొద్దుటూరులో కమర్షియల్ సెక్షన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంబించారు. 1999లో కడప టిఆర్ఇ ఏడిఈగా పదోన్నతి పొందిన ఆయన 2008లో డివిజనల్ ఇంజనీర్‌గా తిరిగి ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. ఈఏడాది మరోసారి పదోన్నతిపొంది కర్నూలు జిల్లా ఎస్‌పిడిసిఎల్ జిల్లా పర్యవేక్షనాదికారిగా భాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట సుబ్బయ్య నెల్లూరు జిల్లా ఎస్ఇగా బదిలీ అయ్యారు. వెంకటసుబ్బయ్య ఉదయం స్థానిక విద్యుత్ భవన్‌లో భాద్యతలు స్వీకరించి తొలి సంతకం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరోదించేందుకు అధికారులు అవసరమయిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులయిన వినియోగదారులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి అందేలా చూడాలని సూచించారు. అలాగే రైతులు, గృహ, వ్యాపార, వాణిజ్య వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చెయ్యవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ మనుగడకు తోడ్పాటునందించాలని కోరారు. ఈసందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, యూనియన్ నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రణాళిక బద్ధంగా నిర్మాణాలు పూర్తికావాలి

కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలోని గృహనిర్మాణాలు ఒక ప్రణాళిక బద్దంగా మరింత వేగవంతం కావాలని జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని శాఖల అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గృహనిర్మాణాల విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి రోజు ప్రగతిని నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఇంకా బేసిమెట్టు కాని లబ్దిదారులతో ప్రత్యేకంగా చర్చించి కాంట్రాక్టర్లతో నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిషయంలో నిర్లక్ష్యం వహించేవారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. అదే విధంగా పంచాయితీ కార్యదర్శులు గ్రామాలలో స్వచ్ఛసంకల్పంపై ప్రజలలో అవగాహన పెంచి గ్రామాలన్ని స్వచ్ఛ గ్రామాలుగా తయారైయ్యాలే చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర బ్రంగా లేవట్ల వారిగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, గృహనిర్మాణశాఖ ఏఇ బాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

మాజీ సైనికులతో లెఫ్టినెంట్ కల్నల్ ముఖాముఖీ

నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 3 ప్రభాతవార్త హైదరబాద్ ఆర్టిలరీ లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ గురువారం నెల్లూరులో యుద్ధ వితంతువులను సత్కరించడతోపాటు మాజీ సైనికులు, వితంతువులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కాగా మాజీ సైనికులు, వితంతువులు ఏమై నా రికార్డుకు సంబంధించిన సమస్య లుంటే 8569941278 నెంబర్‌కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి రమేష్ పేర్కొన్నారు.

పౌరసరఫరాలసంస్థలో రూ. 40 కోట్ల మేర నిధుల దుర్వినియోగం

-బ్యాంకర్ల పాత్రపై కూడా అనుమానాలు
-గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు
-32 మంది పాత్ర
-విచారణాధికారి
-జేసీ రోణంకి కూర్మనాథ్

నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 3 ప్రభాతవార్త జిల్లా పౌరసరఫరాసంస్థలో ఐదేళ్ళకు సంబంధించి రూ. 40 కోట్ల రూపాయల మేర నిధుల దుర్వినియోగం జరిగిందని..ఇందులో మొత్తం 32 మంది పాత్ర వున్నట్లు గుర్తించామని జాయింట్ కలెక్టర్-విచారణాధికారి అయిన రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా భారీగా నిధులు మళ్ళింపు జరిగిన విషయం గత నెలలో జరిగిన ఆడిట్‌లో బయటపడ్డ విషయం విదితమే. దీనిపై మరింత లోతుగా విచారణ జరపాలని నిర్ణయించిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖ-పౌరసరఫరాలసంస్థ అధికారులు జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించడం జరిగింది. ఇందుకు సంబందించి దాదాపుగా నెలరోజులపాటు విచారణ జరిపిన జేసీ విచారణా నివేదికను రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన జేసీ తన విచారణలో వెల్లడైన విషయాలను వివరించారు. జిల్లా పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో జరిగిన కుంభకోణంలో రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టాయన్న ఇందులో మొత్తం 32 మంది ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) ప్రమేయం వుందన్నారు. గతనెలలో కార్యాలయంలో నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో మోసపూరిత చలానాల ద్వారా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారని..మరింతలోతుగా విచారణ జరిపేందుకై రికార్డులు అందజేయమని కోరగా జాప్యం చేశారని..అదే సమయంలో జిల్లాకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించి విచారణకు ఆదేశించారన్నారు. ప్రాథమికంగా విచారణ పూర్తిచేసి ఇప్పటికే 11 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామన్న రోణంకి కూర్మనాథ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారణ జరిపి గత ఐదేళ్ళుగా జరిగిన లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఇందులో భాగంగా రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టినట్టు గుర్తించామన్న ఆయన నిబంధనలకు విరుద్ధంగా వున్న రూ.14.91 కోట్ల రూపాయల పోస్ట్‌డేటెట్ చెక్కులను గుర్తించామన్నారు. ప్రభుత్వం రైస్‌మిల్లర్లకు పంపే ధాన్యానికి సంబందించి బ్యాంక్ గ్యారెంటీలు తీసుకోవాల్సి వుండగా నిబంధనలకు విరుద్ధంగా ఈ మేరకు పోస్ట్‌డేటెడ్ చెక్కులను తీసుకున్నట్టు గుర్తించామన్నారు.

డిఎం నుండి క్రిందిస్థాయి సిబ్బంది వరకు..

కాగా రూ. 40 కోట్ల రూపాయల మేర జరిగిన నిధుల మళ్ళింపులో జిల్లా మేనేజర్ స్థాయి నుండి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు అందరి పాత్ర వున్నట్టు గుర్తించామన్న జేసీ 2016 నుండి ఇప్పటివరకు పనిచేసిన 32 ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) పాత్ర ఈ కుంభకోణంలో వుందన్నారు. మొత్తం నలుగురు డిఎంలు ఇందులో భాగస్వామ్యులుగా వున్నారన్నారు. పౌరసరఫరాలసంస్థకు సంబంధించి 30 రకాల ఖాతాలు (హెడ్ ఆఫ్ అకౌంట్స్) వుండగా జిల్లాలో అవన్నీ జిల్లా మేనేజర్ ద్వారానే నిర్వహించబడుతున్నాయన్న జేసీ ఆ అకౌంట్ నుండే నిధులు పలువురి అకౌంట్లకు వెళ్లడం అక్కడ డ్రా చేయడం జరిగిందన్నారు. ఇక పౌరసరఫరాలసంస్థలో ఆన్‌లైన్ పేమెంట్లు చేయకూడదన్న ఆయన జరిగిన నిధుల మళ్ళింపులో ఆన్‌లైన్ పేమెంట్లు కూడా అధికంగా వున్నాయన్నారు. ఆన్‌లైన్ పేమెంట్ జరిగితే డిఎం సెల్‌ఫోన్‌కు ఓటీపీ నంబర్ వస్తుందని ఆ నంబరు చెబితేనే డబ్బులు డ్రా చేసుకొనే వీలుంటుందన్న జేసీ ఆ విధంగా కూడా నగదు డ్రా చేసుకున్నారన్నారు. ఈ ప్రక్రియలో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర వుందన్న అనుమానాన్ని వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్ ఇక చెక్కుల ద్వారా జరిగిన నగదు చెల్లింపుల్లో ఫోర్జరీ సంతకాలు కూడా వుండొచ్చన్నారు.

ప్రత్యేక ఏజెన్సీతో విచారణ

పౌరసరఫరాసంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో జరిగిన నిధుల మళ్ళింపుపై తాము చేసిన విచారణకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేశామన్న జేసీ మరింతలోతుగా విచారణ జరగాల్సి వున్నందున ప్రత్యేక ఏజెన్సీ ద్వారా విచారణ జరిపించాలని సిఫార్సు చేశామన్నారు. అదేవిధంగా ఇంత మేర నిధుల దుర్వినియోగం జరిగినా గుర్తించని గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. నిదులు మళ్ళించిన వ్యక్తులకు సంబంధించిన ఆస్తులను స్థంభింపజేయాల్సిందిగా జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశించినట్లు రోణంకి కూర్మనాథ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించేలా చర్యలు

నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 3 ప్రభాతవార్త జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్)కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జీజీహెచ్‌ను రాష్ట్రంలోనే ప్రధమస్థానంలో వుంచేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య, స్కానింగ్, సర్జరీలను పెంచడంతోపాటు రోగులకు మెరుగైన వైద్యసేవందించాలన్నారు. ఆసుపత్రి పరిధిలో అందించే వైద్యసేవలన్నింటినీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావాలన్న చక్రధర్‌బాబు దీనివల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇక జీజీహెచ్‌లో అవసరమైన వైద్యపరికరాలు ఏర్పాటుచేయాలన్న ఆయన ఖాళీగా వున్న డాక్టర్, సిబ్బంది పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలన్నారు. కాగా ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ హరిత, జీజీహెచ్ సూపరెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డిఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ విజయభాస్కర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో-ఆర్డినేటర్ సునంద, నెల్లూరురూరల్ నియోజకవర్గ సమన్వయకర్త కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి, అభిషేక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన పన్నులపై ప్రత్యేక దృష్టి సారించండి

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 3, ప్రభాతవార్త: నగరపాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనల ప్రదర్శనకు చెల్లించాల్సిన పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిబంధను పాటించని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ డి.హరిత టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందితో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగర పాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ హోర్డింగ్‌లు ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రజకు అసౌకర్యం కలగకకుండా ప్రకటనలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. నగరంలో భారీ వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో ప్రమాదకర హోర్డింగ్స్ గుర్తించి తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనల పన్నుల వసూళ్లలో అలసత్వం వహించిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యన్నపై కక్షగట్టిన వైసీపీ

నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు ఉత్తరాంధ్రలో జరిగిన దోపిడిని ప్రశ్నించినందుకు ఆయనను అర్ధరాత్రి సీఐడి పోలీసులు అరెస్టు చేయడం నీచాతి నీచమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్రలు దుయ్యబట్టారు. గురువారం నగరంలోని విఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వంలో పోలీసులకు గోడలు ఏలా దూకాలో నేర్పుతున్నారని, దొంగలకు బదులు పోలీసులే గోడలు దూకాలి అన్న సూచనలు జగన్ జారీ చేసినట్లు ఉందన్నారు. సిఐడి వింగ్ జనాలపై అక్రమంగా కేసులు పెట్టడం వారిని అరెస్టు చేయడం, వారిని కొట్టడం, అర్ధరాత్రులు గోడలు దూకడం పనిగా పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. నెల్లూరులో మాకు ఎన్ని కేసులున్నాయో పోలీసులు చెప్పాలని రోడ్డు మీదకు వస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని కావలిలో దళిత వ్యక్తి మరణిస్తే అతనికి 9.5లక్షలు ఇవ్వడానికి వేళ్లే నారా.లోకేష్‌పై, తనపై, బీద.రవిచంద్రపై అక్రమ కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. టీడీపీ, జనసేన కలిస్తే వైసీపీ ఓడిపోతుందనే భయంతో ఇలా అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూడడం నీచమన్నారు. జనం తిలగబడే రోజు వచ్చిందనది జాగ్రత్తగా ఉండాలనలి ఉత్తరప్రదేశ్ బీహార్‌లో ఈరోజు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయనీ, భారతదేశంలో అత్యంత ఘోరమైన రాష్ట్రం ఏపీ ఉందని ఆంధ్రుడంటే సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏపీ పోలీసులకు అసలైన నేరస్థులను, దోపిడీదారులను శిక్షించే దమ్ము, ధైర్యం లేదని, నిరసన తెలిపే వారిపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పోలీసులు జగన్ జీతగాళ్ళగా మారిపోయారని ఆయన ఆరోపించారు. బీద.రవిచంద్ర మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అరెస్టుతో వైసీపీపై ప్రజలు ఆశ్యర్యాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరుసార్తు ఎమ్మెల్యేగా, ఒకసారి పార్లమెంటు సభ్యుడిగా గెలిచి 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో ఎటువంటి అవినీతి మచ్చ లేని మనిషి అయ్యన్న అని అన్నాడు. ఉత్తరాంధ్రలో వైసీపీ దోపిడీని ప్రశ్నిస్తే కక్ష కట్టి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. విశాఖ నగరంలో 20వేల ఏకరాలు వైసీపీ నాయకుల చేత దోపిడీకి గురైందని తెలిపారు. శ్రీకాకుళం మొదలుకుని కర్నూలు వరకు 13జిల్లాల్లో ఏ ఒక్క వనరులను వదల్లేదని ఆరోపించాడు. రెండు సెంట్లు ఆక్రమించిన పాత్రుడుని అరెస్టు చేస్తే 200ఏకరాలు 50 ఏళ్ళ నుంచి ఆక్రమించుకుని తింటున్న వైఎస్ కుటుంబాన్ని అరెస్టు ఎందుకు చెయ్యలేదని ప్రశ్నించారు. రాజారెడ్డి పోయారు, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పోయారు. జగన్ ఇప్పటి కూడా ఇడుపులపాయలో 200 ఎకరాలు పేదల భూమిని ఆక్రమించి సాగు చేసి, వ్యాపారాలు చేస్తున్న ఆయనను ఎందుకు అరెస్టు చెయ్యలేదన్నారు. నిన్నే జగన్ 175కు 175 నియోజకవర్గాలు గెలవబోతున్నామని చెప్పాడని అది వాస్తవమే అయితే 175 నియోజకవర్గాలు ఓడిపోతున్నాడని అన్నారు. ఆ ఫ్రస్టేషన్‌లో సీఎం ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడుతున్నాడని విమర్శించాడు. ప్రజాస్వామ్యాన్నే జగన్ ధిక్కరిస్తున్నాడని వారు ఆరోపించారు. అయ్యన్న అరెస్టుతో వైసీపీ పార్టీ తుడిచి పెట్టుకోపోబోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గంజాం.రాఘవేంద్ర, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, గూటూరు.మురళీకన్నబాబు, సతీష్‌రెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, రాష్ట్ర కార్యదర్శి జెన్ని.రమణయ్య, వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల.రామకృష్ణ, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదబాధితుడుకి పౌండేషన్ వితరణ

కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త కోవూరు మండలం చిన్నపడుగుపాడు గ్రామానికి చెందిన రహిం అనే యువకుడుఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మతిస్థిమితం కోల్పోయాడు. ఈవిషయం తెలుసుకున్న గాదిరాజు పౌండేషన్ చైర్మన్ వినోద్‌కుమార్ సకాలంలో స్పందించిఆ కుటుంబానికి5 వేల రూపాయాలు అందజేశారు. అదే విధంగా అదే ప్రాంతానికి చెందిన లక్ష్మ అనే స్త్రీకి 3 వేల రూపాయాలు విలువ చేసే మందులు అందజేశారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈకార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు విజయ్‌కిరణ్,ప్రశాంత్,మస్తాన్ బాల ఉన్నారు.

ప్రమాదంలో గాయపడిన విద్యార్థికి గీతాంజవి వితరణ



కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త కోవూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజికి చెందిన గ్రీష్మా విద్యార్థిని ఇటీవల బస్సు దిగుతున్న సమయంలో తీవ్రంగా గాయపడింది. ఈ విషయం తెలుసుకున్న గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థు లు, యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఆ విద్యార్థి కుటుంబానికి గురువారం 81 వేలు మానవతా దృక్పదంతో అందజేయడం జరిగిందని కళాశాల క్యార్యదర్శి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిఫల్ డాక్టర్ కె సందీప్‌కుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి మురళీకృష్ణా విద్యార్థులున్నారు.

ఆర్‌అండ్‌బి రోడ్డుకు గండి...
నత్తనడకలో వాహనాలు

మనుబోలు, నవంబరు 3 ప్రభాతవార్త మండలంలోని వీరంపల్లి వద్ద ఆర్‌అండ్‌బి రోడ్డుకు గండిపడింది. ఫలితంగా ఇక్కడ వాహనాలు నత్తనడకలో సాగిస్తున్నాయి. పొదలకూరు వెళ్లే మార్గంలో వీరం పల్లి –అరుంధ తీయవాడ మధ్య రోడ్డు ధ్వంసమైంది. మోకాలు లోతు గుంత పడి భారీ ఎత్తున నీళ్లు నిలిచి పోయాయి. రోడ్డు పక్కనే కొళాయి నీళ్లు రోడ్డుపైకి వదలడంతో చిన్న గుంట సైతం చేపల గుంతగా మారింది. దీనికి తోడు ఇసుక లారీలు, టిప్పర్లు తరచు రాకపోకలు సాగిస్తుండటంతో ఇక్కడ రోడ్డు కృంగిపోయిందని గ్రామ స్తులు తెలిపారు. ఫలితంగా బస్సులు నెమ్మదిగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఇక్కడ ఇంత పెద్ద గుంత ఏర్ప డి రోడ్డు కృంగిపోయినా ఆర్‌అండ్‌బి శాఖ సిబ్బంది నిద్రావస్థలో వున్నారని ఆ గ్రామస్తులు విమ ర్శిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ మార్గంలో వెళ్లకపోవడం, ఆయన చూడకపోవడంతో ఈ రోడ్డు ఇలా తయారైందని ఆ గ్రామస్తులు చెబుతున్నారు. మంత్రి చూసి హెచ్చరించక ముం దే ఆర్‌అండ్‌బి శాఖ స్పందించాలని కోరుతున్నారు.

పవన్‌కళ్యాణ్‌కు ఏదైనా జరిగితే దేశమంతా అల్లకల్లోలం

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఏదైనా జరిగితే దేశం, రాష్ట్రం అల్లకల్లోలమవుతుందని జనసేన పార్టీ నేతలు హెచ్చరికలు చేశారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో గురువారం జనసేన పార్టీ నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి రుషికేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్‌లు పాల్గొని మాట్లాడారు.

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఇంటి వద్ద రెక్కీ నిర్వహించిన వారిని, వారి వెనుక వున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి వెంటనే పవన్‌కళ్యాణ్‌కు జెడ్ కేటిగిరి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాపులకు జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు.

కొంతమంది కాపు మంత్రులను కూడగట్టుకొని వారి చేత మాట్లాడించిన మాత్రాన కాపులు మద్దతు ఇవ్వరన్నారు. ఎన్నికల స్టంట్ కోసం సియం జగన్‌రెడ్డి ప్రేమను ఒలకబోస్తున్నారని ఎద్దేవ చేశారు. రాయలసీమలో 14 శాతం కాపు కులస్తులు వుంటే తక్కువ శాతం కల్గిన రెడ్ల కులస్తులకు పదవులు కట్టబెట్టిన ఘనత సియం జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. పవన్‌కళ్యాణ్‌కు రక్షణ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

జక్కా వెంకయ్య ఆశయాల బాటలో కమ్యూనిస్టులు పయనించాలి

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త మాజీ ఎమ్మెల్యే జక్కా వెంకయ్య ఆశయాల బాటలో కమ్యూనిస్టులు పయ నించాలని సిపియం పార్టీ నేతలు తెలిపారు. కావలి పట్టణ సిపియం కార్యాలయంలో జక్కా వెంకయ్య 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు కె.చెన్న య్య, జి.కృష్ణయ్య, సిఐటియు నాయకులు వై.రవి, యం.శ్యామ్యూల్, యం.పోలయ్యలు పాల్గొని మాట్లా డారు. జక్కా వెంకయ్య చిన్నతనంలోనే భూస్వాములకు వ్యతిరేకంగా పేదల వైపు నిలబడిన నాయకుడు అని తెలిపారు. కూలి రేట్ల పెంపు, వ్యవసాయ కూలీల సమస్యలపై ఆయన నిరంతరం పనిచేశారన్నారు. ఈ జిల్లా ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లా మార్క్సిస్ట్ పార్టీ నిర్మాతగా కార్యకర్తలకు అన్ని వేళలా తోడుగా నిలబడ్డారన్నారు. ప్రజా, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలను చేయించారన్నారు. దేశ, రాష్ట్ర మార్క్సిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. రెండు సార్లు అల్లూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా గెలిపి ప్రజానేతగా నిలిచిపోయారన్నారు. జక్కా వెంకయ్య లేని లోటు పార్టీ తీరనిదన్నారు.

అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్‌ను ప్రజలంతా ఖండించాలి

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్‌ను రాష్ట్ర ప్రజలంతా ఖండించాలని తెలు గు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తెలిపారు. అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌ను ఖండిస్తూ గురువారం ఆమె మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్ట్‌లు చేయడం సిగ్గుచేటన్నారు. అయ్యన్నపాత్రుడు ఇల్లు గోడలు దూకి తలుపులు పగులగొట్టి అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. రాష్ట్రాభివృద్ధిని తుంగలో తొక్కి ప్రతిపక్షంలో వున్న టిడిపి నేతలను, కార్యకర్తలను వేధించడమే వైసిపి ప్రభుత్వం పనిగాపెట్టుకుందని దుయ్యబట్టారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుంచి అయ్యన్న కుటుంబాన్ని ప్రభుత్వం వెంటా డుతుందన్నారు. ఇప్పటికే పదికి పైగా కేసులు పెట్టారన్నారు. చింతకాయల విజయ్‌పై పెట్టిన కేసులో సిఐడి విధానాలను కోర్టు తప్పుపట్టినా పోలీసులలో మార్పు రాలేదన్నారు. వైసిపి సాగిస్తున్న ఉత్తరాంధ్ర దోపిడీపై బిసి నేతల గళాన్ని అణిచివేసేందుకే అయ్యన్న అరెస్ట్ అని ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ దోపిడీపై అయ్యన్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే కేసులు, అరెస్ట్‌లు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికార పక్షానికి పోలీసులుగా చుట్టాలుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. అయ్యన్నపాత్రుడికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆమె హెచ్చరికలు చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన అయ్యన్నపాత్రుడు, రాజేష్‌లను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

నూతన పట్టణ ప్రణాళికా మ్యాప్ ఏర్పాటు

కందుకూరు,నవంబర్3,ప్రభాతవార్త కందుకూరు పట్టణంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా అభివృద్ధి పట్టణ ప్రణాళికలో భాగంగా అధికారులుకొత్త మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారు. దీని ఆధారంగా అభివృద్ధి పనులు చేయడానికి వీలు కలుగుతుంది. కొత్త ఏరియాల్లో నిర్మాణాలు,రోడ్లు,మురుగుకాలువల నిర్మాణం,విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులను ఏర్పాటుచేసేందుకు అధికారులు ప్రణాళికా మ్యాప్‌ను తయారు చేశారు. గురువారం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రదర్శన కోసం ఉంచిన మ్యాప్‌ను పరిశీలించారు. సూచనలు,సలహాలు మున్సిపల్ అధికారులకు ఇచ్చారు. ఈ కొత్త మ్యాప్ వల్ల 20సంవత్సరాల వరకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని ఎమ్మెల్యేమానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. జనాభాకు అనుగుణంగా ఈ ప్రణాళిక జరుగుతోందని చెప్పారు. మున్సిపాలిటీలో జనాభా పెరగడంతోపాటు పట్టణం నలువైపులా విస్తరిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అందుకోసం ప్రతి ప్రాంతాన్ని క్షుణంగా పరిశీలించి రాబోయే అవసరాలను ముందుగా గుర్తించి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తే నిధులు
విడుదల చేయడానికి కూడా వీలు కలుగుతుందని చెప్పారు. మౌళిక వసతులు కల్పించేందుకు ఈ మ్యాప్ సిబ్బందికి,అధికారులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఇంటూరి రాజేష్ ఆర్థిక సహాయం



కందుకూరు టౌన్,నవంబర్3,ప్రభాతవార్త టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ గురువారం పలు సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇందులో ప్రధానంగా పట్టణంలోని గోపాల్ నగర్‌కు చెందినపఠాన్ రసూల్ అనే ఇంజనీరింగ్ విద్యా ర్థికి ఉన్నత విద్య అవసరం కోసం ల్యాప్‌ట్యాప్‌ను అందించి దాణగుణంచాటుకున్నారు. అలాగే ఐఎఫ్‌సి ఫౌండే షన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఓ ఆటో కార్మికుడైన నజీర్‌కు 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పలువురు హాజరైయ్యారు. అనంతరం వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం మండలనేత అనుమోల వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి హాజరైయ్యారు. అయ్యన్న అరెస్టు అక్రమం. టిడిపి సీనియర్ నాయకులు,మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిని అక్రమంగా అరెస్టు చేశారని ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో ఖండించారు. అధికారపార్టీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం సిగ్గు చేటు విషయమన్నారు.

డాక్టర్ రామస్వామిని సత్కరించిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామిని గురువారం స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు ఘనీబాషా, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బి, హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు మొగల్ సిరాజ్‌బేగ్, జాగో సంస్థ జమీర్,ప్రభాకర్, పూల వ్యాపారి చానాలు పాల్గొని మాట్లాడారు. కొవిడ్–19లో సంభవించిన విపత్కర పరిస్థితులలో ఆయన చేసిన సేవలకు గవర్నర్ బంగారు పతకం అవార్డు అందజేయడం ఎంతో గర్వకారణమన్నారు. కరోనా బాధితుల ప్రాణాలు కాపాడి వారి కుటుంబాలలో వెలుగులు నింపిన ప్రాణదాత డాక్టర్ రామస్వామి అన్నారు. ఎంతోమంది పేదలను ఆదుకుంటున్న సేవాతత్పరులు అని కొనియాడారు. భవిష్యత్‌లో మరెన్నో ఉత్తమ అవార్డులు, పురస్కారాలు అందుకోవాలని కోరారు.

అయ్యన్న పాత్రుడు అరెస్టుపై భగ్గుమన్న టిడిపి శ్రేణులు

కందుకూరు,నవంబర్3,ప్రభాతవార్త మాజీమంత్రి,టిడిపి సీనియర్ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడును అర్ధరాత్రి సిఐడి పోలీసులు అరెస్టుచేయడంపై తెలుగుదేశం శ్రేణులు భగ్గుమన్నాయి. ఆయన అరెస్టును నిరసిస్తూ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. టిడిపి నేతలు,కార్యకర్తలు పోస్టాఫీస్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి పోస్టాఫీస్ సెంటర్‌లో మానవహారంగా నిలిచి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతల పట్ల వైసీపి ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో ఆయన మాట్లాడుతూ ముంద స్తు నోటీసులు ఇవ్వకుండానే దొంగల్లాగా పోలీసులు గోడలు ఎగిరిదూకి అయ్యన్నపాత్రుడిని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలపై ప్రశ్నించినందుకే ఆయనపై అక్రమ కేసులు బనాయించారనివిమర్శించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే బిసీ నేత అయ్యన్నను అన్ని విధాలా అణగదొక్కేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన గాలికి వదిలేసి ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేసూ ్త పైశాచికఆనందం పొందుతున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. వివేకానందరెడ్డి హత్యకేసులో నిజాలను సొంత చెల్లిచెబితే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు,చిలకపాటిమధు,బెజవాడ ప్రసాద్,షేక్.రఫీ, సంగా రామూర్తి,కూనం నరేంద్ర,గోచిపాతల మోషే,నాదెళ్ల సుబ్బారావు,ఆర్.మాలా య్రి,మోదడుగు వెంకటేశ్వరు,మద్దసాని కృష్ణ,షేక్,నాయబ్‌రసూల్,షేక్.మున్నా,ముచ్చు శ్రీను,షేక్.సలాం,బత్తెన ఆదెమ్మ,లక్ష్మీరాజ్యం,కల్లూరి శైలజ,వందలాదిమంది తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు హాజరైయ్యారు.

వేదగిరి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

నెల్లూరురూరల్, నవంబరు3 ప్రభాతవార్త నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలకు గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరవ తేదీ ఆదివారం వరకూ పవిత్రోత్సవాలు జరుగుతాయి. ఉత్సవాల్లో తొలిరోజు ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భగవత్ప్రార్థన, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, ఆచార్య రుత్విక్వరణం, మేదినీపూజ, అంకురార్పణ, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. నిత్య పూజలు, కైంకర్యాల్లో జరిగే దోష నివారణార్థం పవిత్రోత్సవాలను నిర్వహిస్తారని వివరించారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలు తీసుకున్నామన్నారు. పవిత్రోత్సవాలకు విచ్చేశే భక్తులకు ప్రతిరోజూ అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు చేకూర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు. ధర్మకర్తలు అల్లూరు దినేష్‌కుమార్, నెట్టెం రఘురామయ్య, పామూరు మల్లికార్జునరెడ్డి, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్నలక్ష్మి, ఇండ్ల లక్ష్మమ్మ తదితర అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెరపైకి శవం ఘటన

మనుబోలు, నవంబరు 3 ప్రభాతవార్త మండలంలోని వడ్లపూడికి చెందిన ఓ యువకుడు కనుపూరు చెరువులో పడి చనిపోవడం, ఆ యువకుడు తిరిగి ఇంటికి రావడం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కనుపూరు చెరువులోని యువకుడి మృతదేహానికి వడ్లపూడిలో అంత్యక్రియలు చేసేశారు. ఈ తరుణంలో నెల్లూరు జిల్లా సైదాపురం మండలానికి చెందిన యువకుడు గత నెల 14వ తేది నుంచి అదృశ్యమయ్యాడు. గూడూరులో చదువుకుంటున్న యశ్వంత్ అనే యువకుడు 20 రోజులు కావస్తున్నా ఆచూకి కనపడలేదు. కనుపూరు చెరువులో చనిపోయిన యువకుడు యశ్వంతా, లేక మరెవరని అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు ఆ యువకుడు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ శవం గురించి వాకబు చేయాలని ఆశ్రయించారు.

సువర్ణ యంత్రానికి విరాళం

కందుకూరు,నవంబర్3,ప్రభాతవార్త పట్టణంలోని గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణంలో భాగంగా సువర్ణ యంత్రానికి గుర్రంవారిపాలెంకు చెందిన గొల్లపూడి శ్రీనివాసరావు దంపతులు 5,116లు అందజేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరెడ్డి,మాదాల మాల్యాద్రిలకు వారు ఈ నగదును గుడి ప్రాంగణంలో అందించడం జరిగింది.

అయ్యన్నపాత్రుడిపై ప్రభుత్వం కక్షసాధింపే

కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త ప్రభుత్వానికి సంబంధించి అక్రమమైనింగ్‌పై మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రశ్నిస్తే ప్రభుత్వం కక్షసాధింపు చర్యలో భాగంగా అరెస్టు చేయడం దారుణమని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రశ్నించారు.ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో జరుగుతున్న భయానక వాతావరణం ప్రజలలో పోలీసులపట్ల గౌరవం కంటే ఏకీ భావం కలిగిందని అన్నారు. గురువారం అర్ధరాత్రి మాజి మంత్రి అయ్యన్నపాత్రుడి ఇంటికి గోడదూకి వెళ్లి అరెస్టు చేయడం ముఖ్యమంత్రికి బిసిల మీద ఉన్న కోపాన్ని వ్యక్త పరుస్తుందని అన్నారు. అరెస్టు చేసే విషయంలో కనీసం చట్టపరంగా చేయ వల్సిన విధానాలు కూడా పాటించకుండా రాజ్యాంగ విలువలను కాలరాస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. కేవలం ఉత్తరాంధ్రంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై అధికార పార్టీ నాయకుల దోపిడి మీద బలంగా గళం వినిపించినందుకే అయ్యన్నపాత్రుడు వారి కుటుంబసభ్యులను అరెస్టు చేశారని అన్నారు. భేషరత్తుగా అయ్యన్నపాత్రుడు వారి కుటుంబసభ్యులను విడదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.వారికి ఎటువంటి హాని జరిగినే ముఖ్యమం త్రే భాద్యత అని అన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

బిట్రగుంట, నవంబరు 3 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపే టలో బోగోలు అరవపాళెంకు చెందిన మరాటి బాలయ్య(70) మృతదేహానికి విశ్వనాధరావుపేట పంచాయతీ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. బోగోలు బృందావనం కాలనీకి చెందిన ఆయన గత కొంతకాలంగా ఇబ్ర హీంపేటలో సంచరిస్తుండేవాడని మృతి చెందిన విషయాన్ని బిట్రగుంట ఎస్ఐ బలరామయ్యకు తెలియజేసి రెవెన్యూవారి సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషా, రెవెన్యూ కార్యదర్శి కందల మల్లికార్జునరావులు పాల్గొన్నారు.

ఉదయగిరి ఎన్‌జిఒ అధ్యక్షులుగా బొమ్మునట్టి శ్రీహరి ఎన్నిక

ఉదయగిరి నవంబర్ 3 ప్రభాతవార్త ఉదయగిరి తాలూకా ఎన్‌జిఒ అధ్యక్షునిగా బొమ్మునట్టిశ్రీహరి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఉదయగిరి ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీహరి మాట్లాడుతుతనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి ఉద్యోగులకు ఉద్యోగ సంఘాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.వారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటు నిజాయితీగా ఉద్యోగ సంఘాల సమస్యలు తీర్చ డానికి తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నేతలు,పాల్గొన్నారు.

గడగడపకు కార్యక్రమానికి విశేష స్పందన

విడవలూరు నవంబర్ 3 ప్రభాతవార్త విడవలూరు మండలం అలగానిపాడు గ్రామంలో గడగడపకు మన ప్రబుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలలో విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. వైసిపి ప్ర భుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని అన్నారు.అలగానిపాడు గ్రామ పంచాయితీలో ఇప్పటి వరకు 8 కోట్లా 68 లక్షలా 96 వేల రూపాయాలు సంక్షేమ పధకాల ద్వారా లబ్దిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ అభివృద్ధిని చంబ్రాబునాయుడు,పవన్‌కళ్యాణ్‌కు కనిపించడం లేదా అని ఆయన విమర్శించా రు.ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్‌పర్సన్ వీరిచలపతిరావు , జడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, తహసిల్దారు చంద్రశేకర్,ఎంపిడిఒ సుబ్రమణ్యం,ట్రాన్స్‌కో ఏడి వెంకటేశ్వర్లు,వైసిపి మండలగౌరవాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ప్రెసిడెంట్ వివేక్‌రెడ్డి,నాయకులు పొన్నా సుధాకర్, అచ్యుత్‌రెడ్డి, ఎస్ఐ ఆనందబాస్కర్‌బాబు, సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ భీమా నగదు అందజేత

బుచ్చి నవంబర్ 3 ప్రభాతవార్త నగరపాలక పంచాయితీలోని కోనేటిమిట్టలో సహజ మరణం చెందిన బాదుల్లా కుటుంబానికి వైఎస్ఆర్ భీమా కింద లక్షరూపాయలు మంజూరు అయింది. ఈనగదు కౌన్సిలర్ మోర్ల జయంతి బాదితులకు అందజేశారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా

కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై గట్టిగా పోరాడుతున్నారనే కక్షతో మాజి మంత్రి అయ్యన్నపాత్రుడి కుటుంబాన్ని వైసిపి ప్రభుత్వం వేదించడం అక్రమ అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని తెలుగుదేశం పార్టీ నెలూ్లరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు అర్ధరాత్రి సమయాన ఇంటిపై అక్రమంగా దాడిచేసి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. కోర్టు ఎన్నిసార్లు చివాట్లు పెట్టినా సిఐడి తీరు మారలేదని అన్నారు. ఈరాష్ట్రంలో ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. ఎవ్వరినైనా అరెస్టు చేయాలంటే ముందుగా నోటీసులు ఇచ్చి అది కూడా పగలు మాత్రమే అరెస్టు చేయాలని హైకోర్టు స్పష్టంగా చెప్పినప్పటికి పోలీసులు హైకోర్టు ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. అయ్యన్నపాత్రుడు కుటుంబసభ్యులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నేతలు శివకుమార్,గో పాల్,విజ య్,శ్రీహరి,నరసింహ,రంగారెడ్డి,జమీర్,తదితరులున్నారు.

ఇందిరానగర్‌లో టిడిపి సభ్యత్వ నమోదు

వింజమూరు,నవంబర్ 3,ప్రభాతవార్త: వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీలోని ఇందిరా నగర్‌లో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు ముమ్మరంగా చేపట్టామన్నారు.ఈసందర్భంగా కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వింజమూరు మండలంలో అన్ని పంచాయతీల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కొన్ని ప్రాంతాల్లో మళ్ళీ సభ్యత్వ నమోదును చేపడతామన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నా రన్నారు .2024ఎన్నికల్లో రాష్ట్రంలో , నియోజకవర్గంలో టిడిపి విజయధంకా మ్రోగిస్తుందన్నారు . మండలంలోని పట్టభద్రులు , ఉపాధ్యాయులు టిడిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించేందుకు సహకరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతుందనడానికి గురువారం తెల్లవారుజామున మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు , ఆయన తనయుడు రాజేష్‌లను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన జరుగుతుందని ,రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను అధికారపార్టీ చెప్పినవిధంగా అక్రమకేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, తెలుగుయువత అధ్యక్షుడు మాదినేని నరేంద్ర, గోరంట్ల నాగభూషణం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కందికట్ట రత్తయ్య, రాపూరి కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కోవూరులో ఎబిసిడబ్ల్యూవో కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు

నెల్లూరు టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నియోజక వర్గ కేంద్రం, మండల కేంద్రమైన కోవూరులో వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల విస్తీర్ణంలో భాగంగా నెల్లూరు జిల్లాలోని గూడూరు, నాయుడుపేటలోని వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయాలు కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలోకి విలీనమయ్యాయి. అలాగే నెల్లూరు జిల్లాలో మొత్తం ఐదు బిసి సహాయ సంక్షేమ శాఖ అధికారుల వారి కార్యాలయాలకు గాను ంరెండు తిరుపతి జిల్లాలో విలీనం కాగా కందుకూరులోని బిసి సహాయ సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయం నెల్లూరు జిల్లాలోకి విలీనమైంది. ఇకపోతే ప్రస్తుతం ఐదు కార్యాలయాలకు గాను నాలుగు మాత్రమే ఉన్నాయ. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రమైన కోవూరులో కొత్తగా బిసి సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయం ఏర్పాటు చేస్తే తిరిగి యధాతథంగా జిల్లాలో ఐదు కార్యాలయాలు ఉంటాయి. ప్రసఉుతం జిల్లాలో 79 బిసి వసతి గృహాలు మాత్రమే పని చేయనున్నాయి. కొత్తగా కోవూరులో బిసి సహాయ సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే 15 వసతి గృహాలు ఒక్కో బిసి సంక్షేమ అధికారి పర్యవేక్షణలో ఉంటాయి. దీంతో పాలన కూడా సౌలభ్యంగా ఉంటుంది. కోవూరులో కొత్తగా ఏర్పాటు చేయనున్న బిసి సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయం విషయమై బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్యను సంప్రదించగా అదనంగా కోవూరులో ఏబిసిడబ్ల్యూ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుమతి లభించి బిసి సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ వారి కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందిన తరువాత కోవూరులో ఎబిసిడబ్ల్యూ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఎరువులు,విత్తనాలు అన్ని రైతు భరోసాకేంద్రాలలో ఏర్పాటు

కలువాయి నవంబర్ 3 ప్రభాతవార్త రైతులకు అన్ని రైతు భరోసా కేంద్రాలలో ముందస్తుగా రబీఎరువులు,విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు,సామాజిక తనీఖీపై రైతులకు గ్రామ సభను మండల వ్యవసాయాధికారి వీ ప్రతాప్ ఆద్వర్యంలో నిర్వహించగా కలువాయిలోని సచివాలయం -2 నందు గురువారం రైతులకు గ్రామ సభను నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతులనుద్దేశించి ఏఒ మాట్లాడుతు ఈ క్రాప్‌కు సంబంధించినటువంటి రైతులు పంట వివరాలు,సోషల్ ఆడిట్ నిమిత్తం స్థానిక రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శంచడం జరిగిందని అన్నారు. అన్ని రైతు భరోసా కే ంద్రాలలో ముందస్తుగా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండగా కావల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మండలంలోని రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో టిడిపి నిరసన

ఉదయగిరి నవంబర్ 3 ప్రభాతవార్త మాజీ మంత్రి టిడిసి సీనియర్‌నాయకులు చింతకాలయ అయ్యన్నపాత్రుడ్ని సిఐడి పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయడం అమానుషామని రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ సె క్రటరీ,జడ్పి మాజీ చైర్మన్ పి చెంచలబాబుయాదవ్ విమర్శించారు.ఇలాంటి చర్యలతో తెలుగుదేశం పార్టీని నాయకులను ,కార్యకర్తలను భయపెట్టలేరని ఆయన హెచ్చరించారు.ఇకనైనా వైసిపి ప్రభుత్వం బిసి నాయకులను అణచివేసే దోరణి మానుకోకుంటే రాబోయే రోజులలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో మండల కన్వీనర్ చింతనబోయిన భయన్న టిఎన్ఎస్ఎఫ్‌నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపికి పార్టీకి వ్యతిరేఖంటా నినాదాలతో హోరెత్తించారు.

ప్రణాళిక బద్ధంగా నిర్మాణాలు పూర్తికావాలి

కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలోని గృహనిర్మాణాలు ఒక ప్రణాళిక బద్ధంగా మరింత వేగవంతం కావాలని జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మీ తెలిపారు.కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని శాఖల అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గృహనిర్మాణాల విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి రోజు ప్రగతిని నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఇంకా బేసిమెట్టు కాని లబ్దిదారులతో ప్రత్యేకంగా చర్చించి కాంట్రాక్టర్లతో నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిషయంలో నిర్లక్ష్యం వహించేవారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. అదే విధంగా పంచాయితీ కార్యదర్శులు గ్రామాలలో స్వచ్ఛసంకల్పంపై ప్రజలలో అవగాహన పెంచి గ్రామాలన్ని స్వచ్ఛ గ్రామాలుగా తయారైయ్యాలే చొరవ తీసుకోవాలన్నారు.ఈ సందర ్భంగా లేవట్ల వారిగా పనుల పురోగతిపై సమీక్షించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి,గృహనిర్మాణశాఖ ఏఇ బాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

పవన్‌కళ్యాణ్ జోలికి వస్తే తాటతీస్తాం

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త జనసేన పార్టీ అధినేత పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జోలికి వస్తే తాటతీస్తామని జనసేన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలో గురువారం జరిగిన సమావేశంలో కావలి జనసేన పార్టీ నేత, చిరంజీవి యువత అధ్యక్షులు యం.వి.సిద్దు,జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి తోట వెంకటశేషయ్య,కావలి రూరల్ అధ్యక్షుడు తిరుపతిస్వాములుమాట్లాడారు. పవన్‌కళ్యాణ్ నివాసం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రాత్రిపూట రెక్కీ నిర్వహించిన విషయం తెలిసిందేనన్నారు. జనసేన పార్టీ అధినాయకుడు పవన్‌కళ్యాణ్‌కు చిన్నహాని జరిగినా రాష్ట్రం అల్లకల్లోలమవుతుందని హెచ్చరికలు చేశారు. విచిత్రమైన హత్యలు, ఆత్మహత్యలు జగన్‌రెడ్డి పాలనలోనే జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పవన్‌కళ్యాణ్‌కు జెడ్ కేటగిరిని కల్పించాలని డిమాండ్ చేశారు. పవన్‌కళ్యాణ్ కాలిబొటన వేలుకు కూడా ఎవరైనా టచ్ చేయాలని చూస్తే ఒక్కొక్కరి తాట తీస్తామని హెచ్చరికలుచేశారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు మనోజ్, తోట సాయి, హరి, సాయి, జోషి, మనోహర్, షాహిద్, సురేష్, రమణ, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఇని కలిసిన వైఎస్ఆర్ యూనియన్ నాయకులు

నెల్లూరు నవంబర్ 3 ప్రభాతవార్త-హరనాధపురం దక్షణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్) జిల్లా నూతన సూపరిండెంటింగ్ ఇంజనీర్ వెంకట సుబ్బయ్య పదవీ భాద్యతలు చేపట్టిన సందర్భంగా వైఎస్ఆర్ విద్యుత్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.వి.శివయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా విద్యుత్ కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. సానుకూలంగా స్పందించిన ఎస్ఈ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

7లోగా ధరఖాస్తు చేసుకోవాలి

నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం విజయవాడ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల 7లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్ఓ ఎం.పెంచలయ్య గురువారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్ 1, ఫార్మసిస్ట్-1, ఖాళీలను భర్తీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోస్టుల దరఖాస్తులను డౌన్‌లోడ్ ఎస్సీఎస్ఆర్.ఏపి.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్ నందు చూసుకోవచ్చన్నారు. అర్హులైన అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తుతోపాటు సర్టిఫికేట్లు జెరాక్స్ కాపీలను జత చేయాలని ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామం ఉందా ?

పొదలకూరు నవంబర్ 4 ప్రభాతవార్త రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికి ఉందా అంటు పొదలకూరు టిడిపి మండలాధ్యక్షుడు తలచిరుమస్తాన్‌బాబు వై సిపి పాలనపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలోనానాటికి శాంతిభద్రతలు క్షీణించాయని కక్షసాధింపులు పెరిగిపోయాయని సామాన్యులకు ప్రాధమిక హక్కులు కూడా దక్కే పరిస్థితి లేదని ప్రశ్నించే వారిపై కేసు నమోదు చేస్తున్నారాంటు ఆయన మండిపడ్డారు.పొదలకూరు పట్టణంలోని స్థానిక మీడియా ప్రతినిదులతో మాట్లాడుతు రాష్ట్రంలో వైసిపి పాలన జగన్ ఆదేశాలకు తొత్తులుగా పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఏటువంటి పరిణామాలకు దారి తీస్తాయో అర్థం చేసుకోలేకపోతున్నారని మస్తాన్‌బాబు ఎద్దేవ చేశారు.పాలనపై ప్రశ్నిస్తే అర్ధరాత్రులు దొడ్డిదారిని అరెస్టులా అధికార్టీనాయకుల అరాచకాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి ఇవి సిఎం జగన్‌కంటికి కనబడవా అదేనా ప్రజాస్వామ్యం ఇది ప్రజాపాలన కాదు రాక్షస పాలన అంటు ఆయన ఆవేశపూరితంగా ప్రశంగించారు. ప్రజలారా గమనించండి అదికార పార్టీనాయకుల అరాచాకాలకు దౌర్జన్యాలకు వ్యతిరేఖంగా పోరాడదామంటు ఆయన పిలుపునిచ్చారు.బిసి నాయకుడు అయ్యన్నపాత్రుడు కి జరిగిన అవమానం అక్రమ అరెస్టును ప్రతి పౌరుడు ఖండించాల్సిన అవసరం ఉందని దీనిపై అందరం సమైక్యంగా పోరాడాలని తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో క్రియాత్మక మైన చర్య ఇందుకు చేపడతామని ఆయన వైసిపి పాలనను ఎండగడుతు ఘాటుగా విమర్శించారు.

డాక్టర్ల పోస్టుల భర్తీకి చర్యలు

నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ కింద ఖాళీగా ఉ్న 25 మెడికల్ ఆఫీసర్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య గురువారం ఒ ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులు, రిజర్వేషన్లు, ఇతర వివరాలకు ఎస్సీఎస్ఆర్‌నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని కోరారు. అర్హులైన అభ్యర్థులు అన్ని సర్టిఫికేట్లు జత చేసి శుక్రవారం నుంచి ఈ నెల 12వ తారీఖులోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందచేయాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చేజర్ల,నవంబర్ 3,ప్రభాతవార్త: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చేజర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ పేర్కొ న్నారు. మండలంలోని పెళ్ళేరు ప్రాధమిక పా ఠశాల విద్యార్థులకు గురువారం వైద్యపరిక్షలు నిర్వహించారు. విద్యార్థుల బ్లెడ్ గ్రూప్ , హె చ్‌బి, ఎత్తు, బరువులను నమోదు చేశారు. ప్రస్తుతం వైరల్‌ఫీవర్‌లు శోకుతున్నాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. దోమలు చేరకుండా చూసుకోవాలన్నారు . ఆహారపదార్థాలు తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకునే ముందుగా చేతులను నీటితో పరిశుభ్రంగా కడుక్కోవడంతోపాటు ప్లేట్లు కూడా సక్రమంగా కడగాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. నీటిని కాచి వడపోసి తాగాలన్నారు . తక్కువ బరువున్న పిల్లల పట్ల ప్ర త్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సీజనల్‌వారీగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు .చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ మెహతాబ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని పోలిశెట్టి వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో నేతలు బిజీ

చేజర్ల,నవంబర్ 3,ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు గడువు సమీపిస్తుండడంతో ఓట్లు నమోదు చేయించడంలో నేతలు బిజిబిజీగా ఉన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేయించేందుకు గ్రామాల్లో నాయకులు తమవంతు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. సచివాలయాల చుట్టూ తిరిగి అర్హులైన వారి జాబితాను సేకరించి ఓట్ల నమోదులో కీలకపాత్ర వహిస్తున్నారు. ఓటర్లు నమోదు చేసుకునేందుకు ముందుకు రాకపోతుండడంతో గ్రామాల నాయకులే బాధ్యతగా తిరిగి నమోదు చేయిస్తున్నారు. పార్టీ నేతల నుంచి ప్రతి ఓటును తప్పనిసరిగా నమోదు చేయాలని ఒత్తిడి పెరుగుతుండడంతో నాయకులు ఓటు నమోదులో తలమునకలై ఉన్నారు . అలాగే ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థులు కూడా ఎన్నికల బరిలో నిలుస్తుండడంతో మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నేతలు కూడా ఓటరు నమోదులో తలమునకలై ఉన్నారు .మొత్తం మీద నేతలకు మినహా గ్రాడ్యుయేట్లకు మాత్రం ఓటు నమోదు చేయించుకోవడంలో అందగా శ్రద్ధ చూపడం లేదు. శ్రమపడి నగదు ఖర్చు చేసుకొని ఓట్లు వేయడం వలన ఎమ్మెల్సీల ద్వారా ఎలాంటి పనులు జరగకపోవడంతో యువతలో నిరుత్సాహం కన్పిస్తోంది.

అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వం

బుచ్చి నవంబర్ 3 ప్రభాతవార్త వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తుందని జిల్లా టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తల హరికృష్ణా విమర్శించారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడి అరెస్టుకు నిరసనగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై గట్టిగా పోరాడుతున్నారనే కక్షతో మాజి మంత్రి అయ్యన్నపాత్రుడి కుటుంబాన్ని వైసిపి ప్రభుత్వం వేదించడం అక్రమ అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన ఖండించారు. అర్ధరాత్రి సమయాన ఇంటిపై అక్రమంగా దాడిచేసి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం అప్రజా స్వామ్యమని విమర్శించారు. ఎవ్వరినైనా అరెస్టు చేయాలంటే ముందుగా నోటీసులు ఇచ్చి అది కూడా పగలు మాత్రమే అరెస్టు చేయాలని హైకోర్టు స్పష్టంగా చెప్పినప్పటికి పోలీసులు హైకోర్టు ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అయ్యన్నపాత్రుడు కుటుంబసభ్యులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య మాట్లాడుతు 6 సార్లు శాసనసభ్యుడుగా,మంత్రిగా పనిచేసిన అయ్యన్నపాత్రుడ్ని అర్ధరాత్రి గోడదూకి వెళ్లి అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి బిసిలు అంటే చిన్నచూపు అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని అన్నారు. ప్రజలు జరుగుతున్న ప్రతి అంశాన్ని గమనిస్తున్నారని ఆ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. బేషరత్తు మీద వెంటనే అయ్యన్నపాత్రుడ్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, వింజంరామానాయుడు ,తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య,దుగ్గిశెట్టి హరినాద్,మైనార్టీ నాయకులు అక్తర్,షబ్బీర్,వల్లూరు శ్రీనివాసులు,ఉసురుపాటి ప్రసాద్,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి,పలువురు టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కరేడు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



ఉలవపాడు, నవంబరు 3, ప్రభాతవార్త కరేడు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది సమయపాలన పాటించడం లేదని 24గంటలు వైద్య సేవలు అందించాల్సిన వైద్యశాలను రాత్రి సమయాలలో మూసివేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో గురువారం నాడు కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రియంవద ప్రాథమిక వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని డ్యూటీలో ఉన్న సిబ్బంది అశ్రద్ధ వహించవద్దని 24గంటలు ప్రజలకు వైద్య సేవలు అందించుట కొరకు అందుబాటులో ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. అదే విధంగా సీజనల్ వ్యాధుల గురించి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రమ్యశ్రీ, గ్రామ సర్పంచ్ చేవూరు వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోటారు సైకిల్ ర్యాలీ

నెల్లూరు టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త: లెఫ్టినెంట్ కర్నల్ మనోజ్ ఆధ్వర్యంలో గోల్కొండ హైదరాబాద్ ఆర్టిలరీ సెంటర్ వారు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో గురువారం మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.ఎస్.రమేష్‌కు తెలిఎపారు.. ఈ సందర్భంగా వారు ఇద్దరు యుద్ధ వితంతువులును సన్మానించారు. మాజీ సైనికులతో, వితంతువుల ఇంటర్ ఆక్షన్ నిర్వహించారన్నారు. ఆర్టిలరీ రికార్డు మాజీ సైనికులకు, వితంతువులకు ఏదైనా వారి రికార్డులో సమస్యలు ఉంటే 856994128 నెంబరు కు వాట్సాప్ ద్వారా సంప్రదించాలన్నారు.

పేదల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయం

నెల్లూరురూరల్, నవంబరు3 ప్రభాతవార్త పేదల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నెల్లూరురూరల్ మండలం సౌత్‌మోపూరు జూనియర్ కళాశాల్లో రూ.31.25లక్షల అంచనాలతో మౌళిక సదుపాయాల కల్పన పనులకు ఎంపిపి బూడిద విజయకుమార్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి అర్హులయిన ప్రతిఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం వైయస్సార్సీపి పాలనలోనే సాధ్యమయిందని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం అన్న అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రస్తుతం ముఖ్యమంత్రి పాలన కొనసాగుతోందన్నారు. రూరల్‌లో గత మూడేళ్ళలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేశామన్నారు. సౌత్‌మోపూరు గ్రామంలో రూ.15కోట్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. నరసింహకొండ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఎఎంసి చైర్మెన్ కూకటి హరిబాబుయాదవ్ తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశానానికి శాశ్వత దారి ఏర్పాటు చేయండి

ఉదయగిరి నవంబర్ 3 ప్రభాతవార్త ఉదయగిరి మండలం వెంకట్రావ్ పల్లి గ్రామానికి సంబంధించి స్మశానంకు దారి విషయమైఇరువర్గాల మద్య తలెత్తిన వివాదం తహసిల్దారు కార్యాలయానికి చేరింది. ఈ సందర్భంగాఒక వర్గానికి సంబంధించిన కొంతమంతంది తహసిల్దారుకు వినతి పత్రం ఇస్తు మాకు స్మశానకు వెళ్ళుటకుశాశ్వత మైన దారి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతు ఇరువర్గాల మద్య చర్చిలు జరిపి అందరికి అనుకూలమైన శాశ్వత దారిని ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు.

సకాలంలో విద్యుత్ పునురుద్ధరణ

కోవూరు నవంబర్ 3 ప్రభాతవార్త కోవూరులోని 33,11 కెవి పరిధిలో గురువారం తెల్లవారు జామున అకాల వర్షం ఈదురుగాలులు కారణంగా విద్యుత్ వైర్లు తెగి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న ట్రాన్స్ డిఇ సతీష్‌బాబు, విద్యుత్ సిబ్బందితో సకాలంలో స్పందించి యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునురుద్ధరించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

గడగడపకు కార్యక్రమానికి అపూర్వ ఆదరణ

ఉదయగిరి నవంబర్ 3 ప్రభాతవార్త ఉదయగిరిర మండలంలోని జిచెరువుపల్లి,జి అయ్యవారిపల్లి గ్రామాలలో ఎమ్మేల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతు గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వస్తున్న అపూర్వ ఆదరణే రాబోయే రోజులలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోరినట్లు 175కి 175 సీట్లు వస్తాయన ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని అది చూసి ప్రతిపక్షాలకు నోటిమాట రావడం లేదని ఎద్దేవ చేశారు. ఈకార్యక్రమంలో ప్రచార కమీటి కార్యదర్శి శాంతికుమారి,మండల కన్వీనర్ కిరెడ్డి బాస్కర్‌రెడ్డి, ముత్తూజా, ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడిని బేషరతుగా విడుదల చేయకపోతే రాష్ట్రం అగ్నిగుండం

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడిని బేషరతుగా విడుదల చేయకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. సిఐడి పోలీసులు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో గురువారం టిడిపి నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన కావలి పట్టణం ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. పెద్దఎత్తున సియంపై నిరసన నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, కాకి ప్రసాద్, ఏగూరు చంద్రశేఖర్, దేవకుమార్ మాదిగ, బొట్లగుంట శ్రీహరి నాయుడు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, తటవర్తి వాసు, బొగ్గవరపు శ్రీనివాసులు, ఉప్పుటూరి బాలగురుస్వామి, పోతుగంటి శ్రీకాంత్, తదితర నేతలు పాల్గొని మాట్లాడారు. అయ్యన్నపాత్రుడిని సిఐడి పోలీసులు అర్ధరాత్రి పూట ఇళ్లలో జొరబడి అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. సైకో సియం, శాడిస్ట్ సియం చేస్తున్న ఆగడాల్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు అరెస్ట్ తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యపాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను అయ్యన్నపాత్రుడు ఎత్తిచూపారన్న కారణంతో సిఐడి పోలీసుల చేత ఈ రాష్ట్ర ప్రభుత్వం దాడులు చేయించి అక్రమంగా అరెస్ట్ చేశారని దుయ్యబట్టారు. మాజీ మంత్రి, బిసినాయకుడు అయ్యన్నపాత్రుడిని అర్ధరాత్రి పూట అరెస్ట్‌చేసే పద్ధతి ఇదేనా అని ప్రశ్నించారు. పోలీసులే దొంగలుగా మారి వైసిపి నేతలకు తొత్తులుగా పనిచేయడం పోలీ స్ వ్యవస్థను దిగజార్చడమేనన్నారు. జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసం అయ్యన్నపాత్రుడిని అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. దొంగలు ఏ విధంగా అయితే పగలంతా రెక్కీ నిర్వహించి రాత్రి పూట గోడలు దూకి తలుపులు బద్దలు కొడతారో ఆదే పద్ధతిలో సిఐడి పోలీసులు వ్యవహరించడం ఆ శాఖకే మాయనిమచ్చ అన్నారు. అర్ధరాత్రి సమయాలలో దౌర్జన్యంగా ఇళ్లలోకి చొరబడితే దొంగలో, సిఐడి పోలీసులో తేల్చుకునే దుస్థితిలో రాష్ట్రం వుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే బిసి నేతలను లక్ష్యంగా పెట్టుకొని వైసిపి ప్రభుత్వం అక్రమకేసులు బనాయిస్తూ అరెస్టులకు పాల్పడుతుందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వ అరాచకాలు శృతిమించి పోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు, బిసిలు తిరగబడే రోజులు దగ్గరలో వున్నాయని హెచ్చరికలు చేశారు.

తమ అధినేత పవన్‌కు హాని తలపెడితే ఉపేక్షించం

నెల్లూరు,నవంబరు3 ప్రభాతవార్త-విద్య ప్రజల్లో తమ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా నాయకులు తమ అధినేత పవన్‌కళ్యాణ్‌పై దాడికి కుట్రపూనుతున్నారని, తమ నాయకునికి హాని తలపెడితే ఎవ్వరిని ఉపేక్షించబోమని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి హెచ్చరించారు. పవన్‌కళ్యాణ్ ఇంటిపై దాడికి యత్నం వార్తలకు నిరసనగా గురువారం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక గాంధీబొమ్మవద్ద ఆపార్టీ నాయకులు ప్లకార్డులు చేతభూని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు జనాకర్షణ కలిగిన తమ నేతపై హత్యాయంత్రంకి కుట్ర జరుగుతుందని , ఆయన ఇండి ముందు అనుమానాస్పదంగా కొంతమంది , కొన్ని వాహనాలు కనపించటం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయన్నారు. రోజురోజుకు తమ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణనను చూసి ఓర్వలేక, ఓటమి భయంతో వైకాపా నాయకులు తమ అధినేతపై దాడి చేయించేందుకు కుట్ర పూని ఉంటారని ఆరోపించారు. లక్షల మంది అభిమానుల బలం, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉండగా ఆయనను ఎవ్వరూ ఏమీ చేయలేరన్నారు. వెంకటే కేంద్ర ప్రభుత్వం ఈ సంఘటనపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జెడ్‌ప్లస్ క్యాటగిరి సెక్యూరిటీని ఇవ్వాలని కోరారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు తమ అధినేతపై దాడి చేయించాలని సుమారు 250కోట్ల సుపారీని ఇచ్చినట్లు వార్తా కథనాలు వస్తున్నాయన్నారు. దీనిపై నిజా నిజాలు నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోని వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందన్నారు. ఎక్కడ చూసినా హత్యలు, మాన బంగాలు, దోపిడీలు, దాడులు జరుగుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ప్రశాంతం వాతావరణం మన రాష్ట్రంలో కనిపించటం లేదని, ప్రభుత్వాన్ని ఎదిరిస్తే అక్రమ అరెస్టులు, అవినీతిని చూపించిన వారికి ప్రాణహానీ వంటి సంఘటనలో రాష్ట్రంలో సర్వసాదారణమైపోయాయన్నారు. తమ అధినేపై దాడి చేయ్యాలనులకోవటం ప్రజాస్వామ్యంలో మాయని మచ్చలా ఉండిపోతుందని దుయ్యబట్టారు. తమ సహనాన్ని బలహీతనగా తీసుకోవద్దని, తమ అధినేతకు ఏమైనా జరిగితే రాష్ట్రం అట్టుడికిపోతుందని హెచ్చరించారు. ఇటీవల ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు విశాఖపట్నంలో పర్యటించిన తమ అధినేతను ప్రజల్లోకి వెల్లకుండా అడ్డుకోవటం వైకాపా నాయకుల కుటిలత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభత్వ పెద్దలు వారి దిగజారుడు రాజకీయాలు మానుకుని ప్రజాహితం కోసం పాటుపడాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్, అధికార ప్రతినిధి కె.కృష్ణారెడ్డి, మహిళా నాయకురాళ్లు కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నాయకులు హరిరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కావలి ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

కావలి, నవంబరు 3 ప్రభాతవార్త ఎపి ఎన్జీవో అసోసియేషన్ కావలి తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవమయ్యాయి. కావలి తాలూకాలోని అన్ని శాఖల ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు రెండో సారి కూడా ఎస్.శివకుమార్ ప్రెసిడెంట్ నాయకత్వాన్ని బలపర్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎస్.శివకుమార్ మాట్లాడారు. కావలి తాలూకా ఉద్యోగులు, నూతన సచివాలయ ఉద్యోగులు ఎపి ఎన్జీవో అసోసియేషన్‌కు మద్దతు ఇచ్చి తన నాయకత్వాన్ని బలపర్చడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

నూతన కార్యవర్గం...ఎపి ఎన్జీవో అసోసియేషన్ కావలి తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులుగా ఎస్.శివకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా పి.వి.నరసారెడ్డి, ఉపాధ్యక్షులుగా యం.ఉమాశంకర్, అశోక్, దీక్షతులు, ట్రజరర్‌గా ఎ.వీరయ్య, కార్యదర్శిగా డి.వి.నాగరాజు, జాయింట్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ప్రశాంతి, ప్రమీల, ఆషియా, మమత, రాణిలు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యుల్ని కావలి తాలూకా ఉద్యోగులు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

దగదర్తి తహశీల్దార్‌గా ఎన్.శ్రీనివాసులు

దగదర్తి,నవంబర్3,ప్రభాతవార్త: దగదర్తి తహసిల్‌దార్‌గా గతంలో బుచ్చిలో పనిచేసి సెలవులో వున్న నాగినేని .శ్రీనివాసులు గురువారం భాద్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎం.ప్రమీల రెండు నెల లక్రితం బు చ్చికి బదిలీకాగా అనంతరం సుధా కర్‌ను తహసిల్‌దార్‌గా నియమించగా రాజకీయ వత్తిళ్ళ కార ణంగా ఆయనభాద్యతలు స్వీకరించలేదు. అప్పటినుంచి ఇప్పటి వరకు బోగోలు తహసిల్‌దార్ లక్ష్మీనారాయణ ఇన్‌చార్జ్ తహ సిల్‌దార్‌గా కొనసాగుతూ వచ్చారు. కొత్త తహసిల్‌దార్ రాకతో పెండింగులో వున్న రెవిన్యూ సమస్యలు అస్తవ్యస్తంగా వున్న కార్యాలయతీరు మారుతాయన్న భావనలో మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

సి.పి.ఎం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం

దగదర్తి,నవంబర్3,ప్రభాతవార్త: కాంమ్రేడ్ జక్కా వెంకయ్య జయంతి మరియు కామ్రేడ్ గోపసాని వెంకటేశ్వర్లు వర్ధంతిలను పురష్కరించుకొని దగదర్తిలోని జక్కా వెంకయ్య కృషివిజ్ఞానకేంద్రంలో గురువారం మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈశిభిరంలో 52మంది రక్తాన్ని దానంచేశారు. ఈసందర్భంగా సి.పి.ఎం నాయకులు పలువురు వక్తలు మాట్లాడుతూ జక్కా.వెంకయ్య జిల్లాకు చేసిన సేవలు మరువలేనివన్నారు. అలాగే దగదర్తి మండలంలో పార్టీ,పేదలు అభివృద్ధికై గోపసాని వెంకటేశ్వర్లు చేసిన కృషి అభినందనీయమన్నారు. మండలకేంద్రమైన దగదర్తిలో జక్కా.వెంకయ్య కృషి విజ్ఞానకేంద్రాన్ని ఇప్పటికే పలుమార్లు వైద్య శిభిరాలు నిర్వహించి పేదప్రజల సమస్యలకై పోరాటం చేస్తున్న నాయకులు విద్యాచరణ్,రమేష్ తదితర నాయకుల సేవలు సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా విత్తన చల్లకాలు

జలదంకి,నవంబర్3,ప్రభాతవార్త:అటు వాతావరణం,ఇటు సాగునీటి పుష్కలతలో జలదంకి మండలంలో వ్యవసాయ పనులకు మంచి అనుకూలత ఏర్పడింది. ప్రస్తుతం కురుస్తున్న వానలతో కయ్యలలో నీరు వుండడంతో రైతన్నలు నడుంవంచుతున్నారు. నారు మడులు పోసేందుకు సింసిద్ధమై విత్తనాలు నీళ్ళలోపోసి చల్లకాలు చేస్తున్నారు. నెల్లూరు మసూర,షుగర్‌లెస్ వంటి విత్తనాలకు పరుగులు తీస్తూ కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యానికి సంబందిచిన నగదు కొన్నిగ్రామాలలో రైతులకు అందకపోయినప్పటికి ఆశచావని అన్నదాత తిరిగి ఈఏడాదైనా తమకు మంచి రోజులు రాకపోతాయా అని చల్లకాలకు దిగడం వారి దీనస్తితిని తెలియజేస్తుందని పలువురు అంటున్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న రోగికి సాయం

బిట్రగుంట,నవంబర్3,ప్రభాతవార్త: బోగోలు మండలం నాగులవరం గ్రామంలో తీవ్ర అనారోగ్యంలో బాధపడుతూ మంచంలో వున్న పోలిచర్ల చరణ్‌కు మెదడు అపరేష న్‌కోసం సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కాంద్ర.సతీ ష్‌నాయుడు 60వేల రూపాయల ఆర్ధిక సాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్ర మంలో గిరిజన నాయకుడు బాపట్ల.వెంకటఎ తి,ఆదరణకేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావు,కాంద్ర. వేణుగోపాల రావు,మల్లికార్జున,పీట్ల.ప్రత్యు ష్,మహేష్ తదితరులు మాట్లాడుతూ స్వగ్రామంలో నిరుపేద వైద్యసాయానికి దాత అందించిన ప్రోత్సాహానికి వారు కృతగ్నతలు తెలియజేశారు.

షెబాస్ వాలంటీర్ అవంతి

బిట్రగుంట,నవంబర్3,ప్రభాతవార్త: బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషన్ సొసైటి ఆదరణ కేంద్రంలో గురువారం బాపట్ల జిల్లా బేతపూడి గ్రామానికి చెందిన ముటాల.మణి అనే వృద్దుడికి అదే గ్రామానికి చెందిన వాలంటీర్ అవంతి వృద్యాప్య పించన్‌ను అందించి అందరి ప్రశంశలు పొందిం ది.ముటాల.మణి గత 25రోజుల క్రిందట అనారోగ్యంతో బాధపడుతూ ఆదరించేవారులేక భవాని ఎడ్యు కేషన్ సొసైటి ఆదరణకేంద్రం డైరెక్టర్ సింహాద్రిరావ్ ఆధ్వర్యంలో ఆదరణకేంద్రంలో చేరారు. ఆయనకు వృద్యాప్య పెంచన్ వస్తున్న సంగతి తెలుసుకొని ఆగ్రామ వాలంటీర్‌ని ఆన్‌లైన్‌లో సంప్రదించగా వాలంటీర్ అవంతి తన స్వంత ఖర్చుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల మేరకు వృద్దుడికి పించన్ అందించి అందరి మన్ననలను పొందింది. వాలంటీర్ అవంతిని ఆదరణకేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావ్ అభినందించారు.

నిత్యావసర వస్తువులు వితరణ... కావలి జిడి నాయుడు ఐ.టి.ఐ కరస్పాండెంట్ బాబి ఆదరణ కేంద్రానికి నిత్యావసర వస్తువులు గువువారం వితరణగా అందజేశారు ఇకపై ప్రతినెలా తనవంతు సాయంగా అందిస్తానని హామీ ఇవ్వడంతో ఆదరణకేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావ్ దాతకు కృతగ్నతలు తెలిపారు.

మర్రిపాడులో ఆనం రామనారాయణరెడ్డి పర్యటన

మర్రిపాడు,నవంబర్ 3,ప్రభాతవార్త: మండలకేంద్రమైన మర్రిపాడు , కేతిగుంట గ్రామాల్లో రాష్ట్ర ఆర్థికశాఖ మాజీమంత్రి , వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి గురువారం పర్యటించారు. మర్రిపాడు మాజీ సర్పంచ్ శాఖమూరి నారాయణ తల్లి వెంకటసుబ్బమ్మ ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి శాఖమూరి నారాయణ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కేతిగుంట గ్రామానికి వెళ్ళారు. కేతిగుంట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మందాటి నర్శింహులు నాయుడు ఇటీవల మృతిచెందాడు. బుధవారం ఆయన ఉత్తర క్రియలు జరిగాయి. ఉత్తర క్రియలకు హాజరు కాలేకపోయిన మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మందాడి నర్శింహునాయుడు కుటుంబాన్ని పరామర్శించి తన సంతాపాన్ని , సానుభూతిని తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు దోర్నాదుల సురేష్‌బాబు కుటుంబాన్ని ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. ఈయనవెంట ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్‌సొసైటీ మాజీ అధ్యక్షులు చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, ఆత్మకూరు పట్టణ నాయకులు చల్లా రవికుమార్‌రెడ్డి, భీమవరం సొసైటీ అధ్యక్షుడు యర్రమల్ల చిన్నారెడ్డి , అల్లంపాడు మాజీ సర్పంచ్ తాతిరెడ్డి వీరారెడ్డి , మర్రిపాడు మండల నాయకులు ఒంటెద్దు కృష్ణారెడ్డి , మన్నె సుధాకర్‌రెడ్డి, డబ్బుగొట్టు వెంకటయ్య, గువ్వల వెంగళరెడ్డి, గంగవరపు వెంకటేశ్వర్లు, పరిం గోవింద నాయుడు , యల్లంరాజు మోహన్‌రాజు తదితరులున్నారు.